క్లుప్తంగా

ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి

వేంసూరు: మండలంలోని వెంకటాపురంలో శనివారం ఏర్పాటుచేసిన బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య కోరారు. ఈమేరకు మండలంలోని వేంసూరు, కందుకూరు గ్రామాల్లో శుక్రవారం ఆయన ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలతో రూపొందిన కరపత్రాలను అందజేసి సమ్మేళనానికి హాజరు కావాలని కోరారు. ఎంపీపీ పగుట్ల వెంకటేశ్వరరావు, సర్పంచ్ ఎం.డీ.ఫైజుద్దీన్, నాయకులు తక్కెళ్లపాటి గోపాలకృష్ణ, గొర్ల ప్రభాకర్‌రెడ్డి, బండి ఉపేందర్‌రెడ్డి, తెలగవరపు అప్పారావు, మందపాటి వెంకటరెడ్డి, బండి జగదీష్‌రెడ్డి, గొర్ల శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

పీఎం-శ్రీ పథకానికి ఎంపిక

సత్తుపల్లిరూరల్: ప్రధానమంత్రి స్కూల్ ఫర్ రైజింగ్ ఇండియా(పీఎం-ఎస్‌హెచ్ఆర్ఐ) పథకం పేరుతో కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా 14వేల పాఠశాలలను ఎంపిక చేయగా తెలంగాణలో 543 స్కూళ్లకు స్థానం దక్కింది. ఇందులో 56 ప్రాథమిక పాఠశాలలను ఎంపిక చేయగా సత్తుపల్లి పాతసెంటర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల(ఓల్డ్ యూపీఎస్) కూడా జాబితాలో ఉంది. పాఠశాలలో జరుగుతున్న కార్యక్రమాలు, విద్యార్థుల సంఖ్య, విద్యాప్రమాణాలు, యాజమాన్య కమిటీ పనితీరు తదితర అంశాలను పరిశీలించాక ఎంపిక చేశారని హెచ్ఎం చిత్తలూరి ప్రసాద్ తెలిపారు. ఈ పథకం కింద పాఠశాలలో మౌళిక వసతుల కల్పన, సాంకేతిక సామగ్రి సమకూర్చుకునేందుకు ఏటా రూ.40 లక్షలు చొప్పున ఐదేళ్ల పాటు నిధులు వస్తాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా హెచ్ఎంతో పాటు ఉపాధ్యాయులు నాగమణి, జయశ్రీ, లాల్ అహ్మద్, పవన్, నర్సింహారావు తదితరులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రయాణికులకు మెరుగైన సేవలు

మధిర: ప్రయాణికులకు మెరుగైన సేవలు అందిస్తామని టీఎస్ ఆర్టీసీ మధిర డిపో మేనేజర్ దేవదానం తెలిపారు. శుక్రవారం డయల్ యువర్ డీఎం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణ్ అనే ప్రయాణికుడు మాట్లాడుతూ.. జమలాపురం నుంచి నెమలికి బస్సు ఏర్పాటు చేయాలని కోరగా, మధిర నుంచి జమలాపురం బస్సులు నడుస్తున్నాయని, త్వరలో నెమలికి కూడా బస్సులు ఏర్పాటు గురించి ఉన్నతాధికారులకు సిఫారసులను పంపడం జరుగుతుంద మేనేజర్ తెలిపారు. రత్నం, పుల్లాచారి, సీమోన్ తదితరులు మాట్లాడుతూ.. వైరా నుంచి నెమలికి బస్సు ఏర్పాటు చేయాలని కోరారు. ఇలా పలు సమస్యలపై నిర్వహించిన ఈ కార్యక్రమానికి అపూర్వ స్పందన లభించింది.

దరఖాస్తు చేసుకోండి

సత్తుపల్లి: సత్తుపల్లి డివిజన్‌లోని అర్హులైన లబ్ధిదారులు జీఓ నంబర్ 58, 59లకు దరఖాస్తు చేసుకోవాలని కల్లూరు ఆర్డీఓ సూర్యనారాయణ తెలిపారు. స్థానిక రెవెన్యూ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేరులతో మాట్లాడారు. జీఓ నంబర్ 58కు ఇప్పటి వరకు 2,350 దరఖాస్తులు, జీఓ నంబర్ 59కు 460 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఈ నెల 30వ తేదీతో దరఖాస్తు గడువు ముగుస్తుందని తెలిపారు. 125 గజాలలోపు నివాసం ఉంటున్న వారు 58 కింద దరఖాస్తు చేసుకుంటే ప్రభుత్వం ఉచితంగా రిజిస్ట్రేషన్ పట్టా అందిస్తుందన్నారు. 2020 జూన్ 2లోగా కొనుగోలు చేసుకున్న వారు మాత్రమే అర్హత పొందుతారని తెలిపారు.

లాటరీ పద్ధతిలో లబ్ధిదారుల ఎంపిక

బోనకల్: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం దివ్యాంగుల రుణాలకు లాటరీ పద్ధతిలో లబ్ధిదారులను ఎంపిక చేశారు. మండలంలో రూ.50 వేల యూనిట్ ఒక్కటి మాత్రమే ఉండగా 45 మంది దరఖాస్తు చేసుకున్నారు. లాటరీ ద్వారా ముగ్గురిని ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ మోదుగు సుధీర్‌బాబు, ఎంపీడీఓ బోడేపుడి వేణుమాదవ్, ఏసీడీపీఓ కమలప్రియ, సూపర్‌వైజర్ రమాదేవి, ఏపీఎం పద్మలత పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఏఎంసీ చైర్మన్ నాగేశ్వరరావు

ఎర్రుపాలెం: మండలంలోని ఇనగాలి గ్రామంలో శుక్రవారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మధిర ఏఎంసీ చైర్మన్ చిత్తారు నాగేశ్వరరావు, సొసైటీ చైర్మన్ శెట్టిపల్లి మదన్‌మోహన్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో మధిర ఏఎంసీ మాజీ చైర్మన్ రామకృష్ణ, ఆత్మ కమిటీ చైర్మన్ రామారావు, ఎంపీపీ శిరీష, వ్యవసాయాధికారి విజయభాస్కరరెడ్డి, బీఆర్ఎస్ మండల కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సాంబశివరావు, శ్రీనివాసరెడ్డి, బాలరాఘవరెడ్డి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

ముస్తాబైన మినీ స్టేడియం

- కల్లూరు గ్రీన్‌ఫీల్డ్ మినీ స్టేడియం రెడీ
- నేడు ప్రారంభించనున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్



ప్రారంభానికి సిద్ధమైన కల్లూరులోని మినీ స్టేడియం

కల్లూరు: క్రీడాకారులు ఎన్నాళ్లుగానో ఎదురుచూస్తున్న గ్రీన్‌ఫీల్డ్ మినీ స్టేడియం కల్లూరులో సిద్ధమైంది. ఈ స్టేడియంను రాష్ట్ర క్రీడా, యువజన సర్వీసుల శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ శనివారం ప్రారంభించనున్నారు. జిల్లాలో ఖమ్మం తర్వాత అత్యధికంగా క్రీడా పోటీలు నిర్వహిస్తున్న మండలాల్లో కల్లూరు ఒకటి. ఇక్కడ రాష్ట్ర, జిల్లా, మండల స్థాయిలో క్రీడా పోటీలు, ఎంపికలు నిర్వహిస్తుంటారు. దీంతో కల్లూరు మండలంలో మినీ స్టేడియం ఏర్పాటు చేయాలని క్రీడాకారులు ఏళ్లుగా అధికారులను, ప్రజాప్రతినిధులను కోరుతున్నారు.

రూ.3.40కోట్లతో నిర్మాణం..

క్రీడాకారులు, అభిమానుల వినతితో నేపథ్యాన సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య మినీ స్టేడియం నిర్మాణానికి చొరవ తీసుకున్నారు. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లగా రు.3.40 కోట్ల నిధులు మంజూరయ్యాయి. గత ఏడాది జూన్‌లో పనులు చేపట్టగా నిర్మాణం పూర్తి చేసుకుని ప్రారంభోత్సవానికి ముస్తాబైంది. కల్లూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో స్టేడియంను నిర్మించగా కలెక్టర్ వీ.వీ.గౌతమ్, డీవైఎస్ఓ ఎం.పరంధామరెడ్డి తరచూ పర్యవేక్షిస్తుండడంతో త్వరగా అందుబాటులోకి వచ్చింది.

ప్రత్యేకతలు..

మినీ ఇండోర్ స్టేడియంలో రెండు షటిల్ కోర్టులు ఉన్నాయి. అలాగే, కబడ్డీ కోర్టు, టేబుల్ టెన్నిస్, చెస్ క్రీడలు ఆడేందుకు ఏర్పాట్లు చేశారు. ఆరుబయట ఓపెన్ జిమ్, బాస్కెట్‌బాల్, వాలీబాల్, ఫుట్‌బాల్, క్రికెట్, ఖోఖో కోర్టులు కూడా సిద్ధమయ్యాయి.

ఏర్పాట్లు పరిశీలించిన ఎమ్మెల్యే..

కల్లూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో నిర్మించిన మినీ స్టేడియంను శనివారం మంత్రులు శ్రీనివాస్‌గౌడ్, పువ్వాడ అజయ్‌కుమార్, ఎంపీ నామా నాగేశ్వరరావు ప్రారంభించనున్నారు. ఈనేపథ్యాన శుక్రవారం ఏర్పాట్లను ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య పరిశీలించి పలు సూచనలు చేశారు. డీవైఎస్ఓ పరంధామరెడ్డి, పీఆర్ ఈఈ రామచంద్రమౌళి, డీఈ ఆర్.రాంబాబు, ఏఈ కె.వెంకటేశ్వరరావు, ఎంపీపీ బీరవల్లి రఘుతో పాటు డాక్టర్ లక్కినేని రఘు, పసుమర్తి చందర్‌రావు, కాటమనేని వెంకటేశ్వరరావు, ఎం.డీ.ఇస్మాయిల్, మేకల కృష్ణ, గుర్రం శ్రీనివాసరావు, కాటేపల్లి రజనీకాంత్, సీహెచ్.కిరణ్‌కుమార్, అజ్మీరా జమలయ్య పాల్గొన్నారు.



సూచనలు ఇస్తున్న ఎమ్మెల్యే సండ్ర



ఓపెన్ జిమ్



స్టేడియం లోపల షటిల్, కబడ్డీ కోర్టులు

సీసీ కెమెరాలతోనే నేరాల నియంత్రణ



లక్ష్మీపురంలో సీసీ కెమెరాల ప్రారంభం సందర్భంగా శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న వైరా సీఐ సురేష్

తల్లాడ: నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు దోహదం చేస్తాయని సీఐ టి.సురేష్ అన్నారు. తల్లాడలోని లక్ష్మీపురంలో సర్పంచ్ ఓబుల సీతారామిరెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేసిన కెమెరాలు, కంటి వెలుగు కార్యక్రమాన్ని సీఐ ప్రారంభించి మాట్లాడారు. ఎంతో క్లిష్టమైన, మిస్టరీగా మారిన కేసులను సైతం సీసీ కెమెరాల ఆధారంగా సునాయాసంగా ఛేదించినట్లు చెప్పారు. గ్రామాల్లో, పట్టణాల్లో సీసీ కెమెరాలు రాత్రి పూట నిఘా నేస్తాలుగా, కాపల దారులుగా మారాయనీ తెలిపారు. అలాగే రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు వాహనాలను గుర్తించడంలో కూడా సీసీ పుటేజీ ద్వారా ఆధారాలు దొరుకుతున్నట్లు పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూసించారు. ఈ సందర్భంగా పోలీస్ శాఖా ఆధ్వర్యంలో సర్పంచ్ సీతారామిరెడ్డిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దొడ్డా శ్రీనివాసరావు, ఎస్సై పి.సురేష్, ఎంపీడీఓ రవీంద్రరెడ్డి, వైద్యాధికారి రత్న మనోహర్, వైరా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ దూపాటి భద్రరాజు, తల్లాడ సొసైటీ అధ్యక్షుడు రెడ్డెం వీరమోహన్‌రెడ్డి, రైతు బంధు మండల కన్వీనర్ వెంకట్‌లాల్, జోన్ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, ఎఎస్సై సాంబశివరావు, జీవీఆర్, నరేష్‌రాజు, గ్రామ ఉప సర్పంచ్ ముత్తారెడ్డి, శ్రీనివాసరెడ్డి, బొగ్గుల కృష్ణారెడ్డి, ఈలప్రోలు నాగార్జున పాల్గొన్నారు.

కౌలు రైతుల గోస కనబడదా?



మాట్లాడుతున్న సూర్యనారాయణ

కొణిజర్ల: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకి కౌలు రైతుల గోస కనబడటం లేదని తెలంగాణ కౌలు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొప్పోజు సూర్యనారాయణ విమర్శించారు. శుక్రవారం కొణిజర్లలోని దొండపాటి భవన్‌లో అడపా భాస్కర్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కౌలు రైతుల పట్ల ప్రభుత్వాలు సవతి ప్రేమ చూపిస్తూ.. దళారులు, బడా వ్యాపారులకు కొమ్ము కాస్తూ కౌలు రైతులుకు తీరని అన్యాయం చేస్తున్నారన్నారు. రైతుల పంటలను వెంటనే కొనుగోలు చేయాలన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు దొండపాటి రమేష్, జిల్లా ఉపాధ్యక్షుడు తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి తండు సోమయ్య, సీపీఐ నాయకులు స్వర్ణ రమేష్, సీతారాములు, వెంకటేశ్వర్లు, రామారావు, కిషన్‌రావు, కళింగరావు, మాధవరావు, భిక్షం, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల ఇంటింటి ప్రచారం



పెనుబల్లి: ఉప్పలచెలకలో ప్రచారం నిర్వహిస్తున్న మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్

పెనుబల్లి/ఎర్రుపాలెం: తెలంగాణా సంపదను కేసీఆర్ కుటుంబ సభ్యులు దోపిడీ చేస్తున్నారని మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి అన్నారు. హాథ్ సే హాథ్ జోడో యాత్రలో భాగంగా శుక్రవారం పెనుబల్లి, ఎరుపాలెం మండలాల్లోని భవన్నపాలెం, ఉప్పలచెలక , మామునూరు, కొత్తపాలెం గ్రామాల్లో వారు పర్యటించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను వివరిస్తూ, కాంగ్రెస్ పార్టీని ఆదరించాలంటూ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు రాజబాబు, స్టేట్ ఎస్సీ సెల్ కన్వీనర్ కిరణ్, రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి మనోహర్ నాయుడు, మండల ఉపాధ్యక్షులు కృష్ణయ్య మామునూరు సర్పంచ్ మోహన్‌రావు, నాయకులు నర్సింహారావు, జానీ బాషా, పార్వపు ప్రసాద్, వీరయ్య, రంగారావు, పూర్ణ, శాంతయ్య, సురేష్, ఆదాం, ఏడు కొండలు తదితరులు ఉన్నారు.

మల్సూర్ కుటుంబానికి ఆర్థిక సాయం



మల్సూర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

కారేపల్లి: మండలంలోని మేకలతండా గ్రామానికి చెందిన గుగులోత్ మల్సూర్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. శుక్రవారం కారేపల్లి మండల బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా మల్సూర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో తొడితలగూడెం సర్పంచ్ కుమార్, సొసైటీ డైరెక్టర్లు ఉపేందర్, రోశయ్య, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రమాద బాధితుడికి..

కారేపల్లి: ప్రమాదంలో గాయపడి, మంచానికి పరిమితమైన మాజీ ఎస్ఎఫ్ఐ నాయకుడు కారేపల్లిలోని గాదెపాడుకు చెందిన భూక్యా సంతూకు మార్పు స్వచ్ఛంద సంస్థ చేయూత నందించింది. భూక్యా సంతూ 2021లో జరిగిన పెద్ద ప్రమాదంలో తీవ్రంగా గాయపడి, మంచానికి పరిమితమైయ్యాడు. అతని పరిస్థితిని తెలుసుకున్న ఆ సంస్థ అధ్యక్షురాలు గుడిమెట్ల రజిని ఆయనను శుక్రవారం పరామర్శించి రూ.5 వేలు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు గుడిమెట్ల వెంకటరోషన్, మణి, ఉష, సితార, పద్మ, మునీల, భాను, రమీజా, గంగరాజు, సీత, దరిపల్లి నాగమణి, భరత్, జయ, వాసుపాల్గొన్నారు.

చేపల కోసం చెరువులో నీరు బయటకు..

కొణిజర్ల: చేపట వేట కోసం కొణిజర్ల ఊర చేరువులో నీటిని వెళ్లదీస్తున్నారు. చేపల వ్యాపారులు చేపలు పట్టేందుకు ఈ నీటిని తూముల గుండా బయటకు వదులుతున్నారు. ఓ వైపు ఎండలు మండి పోతుండగా పశువులకు తాగేందుకు నీరు లేకుండా చేస్తున్నా ఇటు ప్రజా ప్రతినిధులు కానీ, అటు ఇరిగేషన్ అధికారులు కానీ ఏమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. వ్యవసాయం తిరిగి మొదలు పెట్టాలన్నా చెరువులో కొద్దిపాటి నీరు ఉండే పరిస్థితి లేదు. దీంతో గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీనిపై ఇరిగేషన్ డీఈని వివరణ అడిగేందుకు ప్రయత్నించగా స్పందించలేదు.

అభివృద్ధిపై బహిరంగ చర్చకు రావాలి

వేంసూరు: సత్తుపల్లి నియోజకవర్గంలో సీసీ రోడ్ల నిర్మాణానికి ఉపాధి హామీ పథకం ద్వారా కేంద్రప్రభుత్వంతో పాటు సింగరేణి నిధులు విడుదల చేయగా అన్నీ రాష్ట్రప్రభుత్వమే చేస్తున్నట్లు చెబుతున్న ఎమ్మెల్యే వెంకటవీరయ్య బహిరంగ చర్చకు రావాలని బీజేపీ జిల్లా కార్యదర్శి నాయుడు రాఘవరావు సూచించారు. మండలంలోని మర్లపాడులో శుక్రవారం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రప్రభుత్వ నిధులతో చేపడుతున్న పనులను కూడా రాష్ట్రమే చేస్తున్నట్లు చెప్పడం సరికాదన్నారు. ఈసమావేశంలో బీజేపీ మండల అధ్యక్షుడు పర్స రాంబాబు, నాయకులు దొడ్డాపునేని కృష్ణయ్య, భీమిరెడ్డి బాలకృష్ణరెడ్డి, చల్లా అప్పిరెడ్డి, పాలా నాగసురేంద్రరెడ్డి, నల్లమోతు నాని, తుమ్మూరు చంద్రమోహన్‌రెడ్డి, మావూరి రఘునాథరెడ్డి, మట్టా ప్రసాద్ పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం



మందులు పంపిణీ చేస్తున్న వైద్యుడు కోక్యా

వైరారూరల్: మండలంలోని వల్లాపురం గ్రామంలో శుక్రవారం ఏర్పాటు చేసిన ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరాన్ని సర్పంచ్ గొర్రెముచ్చు శారమ్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయుర్వేద వైద్యుడు హెచ్.కోక్యా రోగులకు పలు రకాల వైద్య పరీక్షలకు నిర్వహించి ఆయుష్ మందులను పంపిణీ చేశారు. అనంతరం ఆయుర్వేద వైద్యంపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆయుర్వేద వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

మధిర నుంచి సీపీఎం పోటీ



సమావేశంలో మాట్లాడుతున్న వెంకటేశ్వరరావు

ఎర్రుపాలెం: వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీతో పొత్తు ఉంటున్నందున, మధిర నియోజకవర్గంలో సీపీఎం అభ్యర్థి పోటీ చేసి విజయం సాధించడం ఖాయమని ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు పొన్నం వెంకటేశ్వరరావు తెలిపారు. ఈమేరకు సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్‌ను నియోజకవర్గ ఇన్‌చార్జిగా నియమించినట్లు పేర్కొన్నారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మండల కార్యదర్శి దివ్వెల వీరయ్య అధ్యక్షతన శుక్రవారం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీజేపీని ఓడించేందుకే బీఆర్ఎస్‌తో పొత్తు పెట్టుకుంటున్నట్లు తెలిపారు. వచ్చే ఎన్నికల్లో మధిరలో ఎర్రజెండా ఎగరడం ఖాయమన్నారు. నాయకులు చింతలచెర్వు కోటేశ్వరరావు, షేక్ లాలా, సగ్గుర్తి సంజీవరావు, జోగయ్య, హన్మంతరావు, శ్రీనివాసరావు, సురేష్, వెంకటేశ్వర్లు, రాములు, వెంకట్రామయ్య, సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

ఆర్టీసీ అద్దె బస్సు డ్రైవర్ల నిరసన



నిరసన తెలుపుతున్న అద్దె బస్సుల యజమానులు, డ్రైవర్లు

సత్తుపల్లిటౌన్: సత్తుపల్లి ఆర్టీసీ బస్టాండ్‌లో అద్దె బస్సు డ్రైవర్లు శుక్రవారం నిరసన తెలిపారు. ఉదయం నుంచి 9:30 గంటల వరకు నిరసన తెలిపారు. ఈ క్రమంలో సుమారు 60 బస్సులు నిలిచిపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఈ సందర్భంగా అద్దె బస్సు డ్రైవర్లు మాట్లాడుతూ.. ఖమ్మం ఎక్స్‌ప్రెస్ వెళ్లి వచ్చేందుకు రెండు గంటల సమయం కేటాయించి ప్రయాణికులు ఎక్కడ ఆపితే అక్కడ ఆపాలని నిబంధన పెడుతున్నారని.. పదినిమిషాలు ఆలస్యమైనా సస్పెండ్ చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. పీపీసీలు ఎక్కువగా పెడుతున్నారని.. డ్రైవర్లపై వేధింపులు ఆపాలని, ప్రతిరోజు ఏ సమయానికి గ్యారేజీకి వెళ్లినా డీజిల్ ఫిల్లింగ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ రవి, మురళీకృష్ణ, ఎస్కే పాషా, విజయ్, వినయ్, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

కల్లూరు రూరల్: మండలంలోని చెన్నూరులో దాతల సహకారంతో శుక్రవారం చలి వేంద్రాన్ని ప్రారంభించారు. చలివేంద్రం నిర్వాహణకు ఎవరైనా ఆర్థిక సాయం అందించాలని భావిస్తే చెన్నూరు పసుమర్తి సీతరామయ్యను సంప్రదించాలని నిర్వాహకులు సూచించారు.

నాగుపాము హల్ చల్

మధిర: మధిర రైల్వే స్టేషన్ రెండో ప్లాట్ ఫామ్ సమీపంలో శుక్రవారం నాగుపాము ఒక ఇంట్లోకి ప్రవేశించగా.. స్థానికుల సమాచారంతో ఆర్కే ఫౌండేషన్ నిర్వాహకులు దోర్నాల రామకృష్ణ, జ్యోతి, వెంకట్ ఆ పామును పట్టుకొని అడవిలో వదిలేశారు.

మేడే ఘనంగా నిర్వహించాలి



వైరా: మేడే పోస్టర్లు ఆవిష్కరిస్తున్న ఐఎఫ్‌టీయూ నాయకులు



మధిర: మాట్లాడుతున్న శీలం నరసింహారావు

మధిర/వైరా/ఏన్కూరు/తల్లాడ/సత్తుపల్లిరూరల్ : మేడేను వాడవాడలా ఘనంగా నిర్వహించాలని సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యుడు శీలం నరసింహారావు, సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు మాదినేని రమేష్, సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు భూక్య వీరభద్రం, ఐఎఫ్‌టీయూ అనుబంధ ప్రగతి శీల మోటర్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి షేక్ లాల్మియా, ఐఎఫ్‌టీయూ జిల్లా నాయకుడు ఎ.శరత్ అన్నారు. శుక్రవారం మధిర బిల్డింగ్ వర్కర్లు, హమాలీ వర్కర్లతో సీఐటీయూ మండల కన్వీనర్ పడకంటి మురళి అధ్యక్షతన జరిగిన జనరల్ బాడీ సమావేశంలో, వైరాలో, ఏన్కూరులో నిర్వహించిన, తల్లాడలో మన్నేపల్లి రామారావు అధ్యక్షతన నిర్వహించిన సీపీఎం మండల కమిటీ సమావేశాలలో, సత్తుపల్లిలోని స్థానిక నీలం రామచంద్రయ్య భవనంలో నిర్వహించిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా మేడే ఉత్సవాలకు సంబంధించిన వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికుల హక్కులను కాలరాస్తూ కార్మిక చట్టాలను రద్దు చేసిందన్నారు. కార్మిక సమస్యల పరిష్కారానికై పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. ఈ కార్యక్రమాలల్లో యూనియన్ నాయకులు ముళ్లపాటి వెంకటేశ్వర్లు, పులి వీరభద్రం, దుర్గారావు, కృష్ణ, రాజేష్, రాంబాబు, ఖాదర్, శ్రీను, ముత్తయ్య, కొండ, ఉపేందర్, సీపీఎం సీనియర్ నాయకులు తాతా బాస్కర్‌రావు, మండల కార్యదర్శి ఐనాల రామలింగేశ్వరరావు, శీలం సత్యనారాయణరెడ్డి, మోహన్‌రావు, షేక్ మస్తాన్, సత్తెన పల్లి నరేష్, ముచ్చింతల చెన్నయ్య, చల్లా నాగేశ్వరరావు, సీపీఎం నాయకులు డి.నాగేశ్వరరావు, రేగళ్ల తిరుమలరావు, ఏర్పుల రాములు, ఇటికాల లెనిన్, నండూరి శ్రీనివాసరావు, తమ్మినేని వెంకటయ్య, వెంకటేశ్వర్లు, ఐఎఫ్‌టీయూ నాయకులు సత్యం, విశ్వనాథం, నాగేశ్వరరావు, బిల్డింగ్ వర్కర్స్, హమాలీ వర్కర్లు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



ఏన్కూరు: మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు వీరభద్రం



సత్తుపల్లిరూరల్: మేడే పోస్టర్లు ఆవిష్కరిస్తున్న ఐఎఫ్‌టీయూ నాయకులు

జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమ్మె

తమ ఉద్యోగాలను రెగ్యులర్ చేయాలని జూనియర్ పంచాయతీ కార్యదర్శులు అన్ని మండలాల్లో సమ్మె ప్రారంభించారు. ఈ సందర్భంగా శుక్రవారం పలు మండల పరిషత్ కార్యాలయాల ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామీణ ప్రగతికి నిత్యం కృషి చేస్తున్న తమపై రాష్ట్ర సర్కారు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. నాలుగు సంవత్సరాలు గడిచినా జూనియర్ పంచాయతీ ఉద్యోగులను రెగ్యులర్ చేయకపోవడంలో ఆంతర్యమేమిటని ప్రశ్నించారు. అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వ పథకాలను గ్రామీణ స్థాయిలో ప్రజల్లోకి తీసుకు వెళ్తున్న తమకు గత రెండు నెలలుగా జీతాలు రాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. తక్షణమే జేపీఎస్‌లను రెగ్యులర్ చేయాలని లేనిఝెడల పోరాటం ఆపేదే లేదన్నారు. ఈ సందర్భంగా పలు పార్టీల నాయకులు వారికి మద్దతు తెలిపారు.

– సాక్షి నెట్‌వర్క్



బోనకల్‌లో సమ్మె చేస్తున్న జేపీ కార్యదర్శులు



సత్తుపల్లిరూరల్: సత్తుపల్లి ఎంపీడీఓ కార్యాలయం ఎదుట సమ్మె చేస్తున్న జేపీఎస్‌లు



ఎర్రుపాలెంలో సమ్మె చేపట్టిన కార్యదర్శులు



కారేపల్లి: ఆందోళన చేస్తున్న జేపీ కార్యదర్శులు



ముదిగొండలో..



వైరారూరల్: దీక్షలో జేపీ కార్యదర్శులు



కొణిజర్లలో..



ఏన్కూరులో..



పెనుబల్లి ఎంపీడీఓ కార్యాలయం ఎదుట..



కల్లూరురూరల్: మండల పరిషత్ కార్యాలయం ఎదుట సమ్మె చేస్తున్న జేపీఎస్‌లు



చింతకానిలో..